విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 03 డిసెంబరు 2025 | 8 పేజీలు

ముడుపులు అందకపోతే..తనిఖీలు

- అంగన్వాడీ కేంద్రాల్లో వసూళ్ల దందా
- ఒక్కో అంగన్‌వాడి సెంటర్ నుంచి ప్రతి నెల రూ.500 వసూలు
- కూరగాయలు, గ్యాస్ బిల్లుల్లోనూ 15 శాతం
- మామూళ్ల మత్తులో సెంటర్ల పనితీరుపై ఉదాసీనత
- సక్రమంగా తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు
- ముడుపులు చెల్లించకపోతే వేధింపులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కనిగిరి పామూరు పీసిపల్లి మండలాల్లోని అంగన్‌వాడీల్లో వసూళ్ల దందా గుట్టుచప్పుడు కాకుండా జరగుతోంది. కనిగిరి పామూరు పిసిపల్లి మండలాలతో కలిపి కనిగిరిలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఉంది. ఈ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఒక్కో సెంటర్‌లో కార్యకర్త, ఆయా నుంచి ప్రతి నెల నెల రూ. 500 వసూలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే ఓ సెక్టార్ పరిధిలోని ఓ సూపర్‌వైజర్ తన పరిధిలోని ప్రతి కేంద్రం నుంచి నెలకు రూ.300 చొప్పున వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ వసూళ్ల దందాను ఒకరిద్దరు అనధికార లీడర్ల కనుసన్నల్లో జరుగుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. సీడీపీవో, సూపర్‌వైజర్లు ఆదేశించిన ఏ పనైనా సరే వారి కనుసన్నల్లో జరుగుతున్నట్లు తెలిసింది. ఇవికాక నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఉన్నతాధికారులకు బహుమతులు తీసుకెళ్లేందుకు కూడా డబ్బులు సిద్ధం చేసుకోవాలని ఇప్పటికే కార్యకర్తలకు మండల, సెక్టార్ అధికారులు చెప్పినట్లు తెలిసింది. అలాగే, 3, 4 నెలలకు ఒకసారి వచ్చే కూరగాయలు, గ్యాస్ బిల్లులో కూడా ప్రతి కార్యకర్త 15 శాతం చొప్పున కమీషన్లు చెల్లించాలి. కార్యకర్తలు ముందుగా తమ డబ్బులతోనే కేంద్రాన్ని నడపాలి.. అనంతరం ప్రభుత్వానికి బిల్లులు సమర్పిస్తే నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమఅవుతోంది. ఇలా వచ్చిన బిల్లులను కూడా వదలకుండా కమీషన్లు తీసుకుంటున్నారని కార్యకర్తలు వాపోతున్నారు.

ముడుపులు ఎలా చెల్లించేది? : అధికారులు అడిగినప్పుడల్లా ముడుపులు చెల్లించాలంటే అంగట్లో అమ్మకాలు తప్పడం లేదని కొందరు కార్యకర్తలు బహిరంగానే చర్చించుకోవడం

మిగతా 2 లో ...

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించాలి

కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లను విద్యాశాఖ అధికారులు పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మెగా పీటీఎంపై విద్యాశాఖ జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో మంగళవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో ఈనెల 5వ తేదీన మెగా పీటీఎం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న 1,405 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్ర మాలను ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలలో హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు ఇవ్వాల్సి ఉందన్నారు. తక్షణమే కార్డులను ప్రింటింగ్ చేయించాలన్నారు. ప్రతి పాఠశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, పోలీస్, వైద్య శాఖ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులిద్దరూ హాజరు కావాలన్నారు. ఎవరెవరు ఏ ప్రాంతంలో హాజరవుతున్నారో జిల్లా కేంద్రానికి స్పష్టమైన సమాచారం

మిగతా 2 లో ...

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

15 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం

2 లో..

ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అభినందనలు తెలిపిన ఎస్టీయు కర్లపాలెం మండల శాఖ

విశాలాంధ్ర - కర్లపాలెం : బాపట్ల ఎన్జీవో హోంలో జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ 79వ కౌన్సిల్ సమావేశంలో ఎస్టీయు బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులుగా బడుగు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బొంతా వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయు కర్లపాలెం మండల శాఖ అధ్యక్షులు వై.గుదేరంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ.శ్రీనివాసరావు, కోశాధికారి బి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పి.రామారావు, ఉపాధ్యక్షులు అరోన్‌రావు, రహంతుల్లా, మహిళా కన్వీనర్ మాధవి, జిల్లా అసోసియేటివ్ అధ్యక్షులు ఎల్‌బి సుభాని,జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగరాజు,జిల్లా కార్యదర్శి వై.తిరుపతయ్య,జిల్లా మహిళా కన్వీనర్ షేక్ ఆదంబి,సీనియర్ నాయకులు బత్తుల సుబ్బారావు,ఎ.సంగీతబాబు,పి.పరిశుద్ధరావు, ఆర్.అప్పారావు, జి.రామారావు, పి.రాజు, శ్రీనివాసరావు, శేషు బాబు,ఎన్.సుబ్బారావు, ఎన్.శ్రీనివాసరావు, ప్రమేష్ బాబు,వెంకటేశ్వరరావు, శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కలెక్టర్ ఎ.రాజాబాబు

2లో

మార్కాపురం జిల్లాలో దొనకొండను కలపాలి

- వచ్చే ఏడాది వెలిగొండ పూర్తిచేయాలి
- పదేళ్లపాటు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : నూతనంగా ఏర్పాటుచేసే మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండలాన్ని కలిపి పదేళ్లపాటు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడంతో పాటు వచ్చేఏడాదిలోపు వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి నీటిని అందించాలని పశ్చిమ ప్రకాశం విద్యావంతుల మేధావుల వేదిక ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నూతన మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గం లేకపోవడంతో అందరూ నిరాశ చెందుతున్నారని అన్నారు. మార్కాపురం జిల్లాకు అనేక పేర్లు పెట్టాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పలకల పరిశ్రమ ఇక్కడే రూపుదిద్దుకుందని, ఇతర పేర్లు పెట్టకుండా మార్కాపురం పేరునే కొనసాగించాలని తాము డిమాండ్ చేశారు. రాజధాని స్థాయి కలిగిన దొనకొండను మార్కాపురంలో కలపాలని డిమాండ్ చేశారు. తమ అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోవాలని అన్నారు. 1973లో నాగార్జునసాగర్ కుడికాలువను మార్కాపురం ప్రాంతానికి తీసుకునిరావాలని ఉద్యమాలు చేసినప్పటికి ఈ ప్రాంతానికి నీరివ్వకుండా దర్శి, కురిచేడు ప్రాంతాలకు తీసుకెళ్లి అన్యాయం చేశారన్నారు. 1971లో కర్నూలు జిల్లాలో భాగమైన మార్కాపురం డివిజను కలుపుతూ ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేసినప్పుడు బడ్జెట్లో 19 శాతం నిధులు కేటాయిస్తామని ఆనాడు చెప్పి అసెంబ్లీలో తీర్మానం చేశారని నేటికీ నెరవేరలేదన్నారు. 2014 తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాజధాని ఎంపికలో శివరామకృష్ణ కమిటీ దొనకొండ రాజధానికి అనుకూలంగా ఉంటుందని నివేదిక ఇచ్చినప్పటికీ చేయకుండా అమరావతిని రాజధానిగా ప్రకటించారన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను ప్రభుత్వం గుర్తించాలని ప్రతినిధులు ఓఏ మల్లిక్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, అందె నాసరయ్య, దేవిరెడ్డి నాగేంద్రుడు, ఎం ప్రసాద్, జె.మధు సూధనరావు, ఈదా చెన్నయ్య డిమాండ్ చేశారు.

రైతులకు లాభాలు తెచ్చిపెట్టే గిరాకీ పంటలేవో ప్రభుత్వం చెప్పాలి

సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల ధ్వజం

3లో

తీరిన చిరకాల స్వప్నం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

4లో

కోర్టు కేసులతో అప్రమత్తంగా వ్యవహరించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో మంగళవారం ఆయన స్థానిక న్యూ విసి హాల్‌లో సమావేశమయ్యారు. కేసులను నిశితంగా పరిశీలించిన తదుపరి వాటికి దస్త్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టరేట్ సెక్షన్స్‌లో పనిచేస్తున్న వారంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అధ్యయనం చేయాలి, అవగా హన పొందాలని ఆయన పలు సూచనలు చేశారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా దస్త్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ యశ్వంత్,వెబ్ ల్యాండ్ ఇడియం కుమార్ రాజన్ పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్‌ను సహచర ఎంపిలతో ఢిల్లీలోని కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈసందర్భంగా కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి పలు అంశాలపై చర్చించారు.

పింఛన్ల పంపిణీలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు

విశాలాంధ్ర-సిఎస్ పురం : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో మండల కేంద్రంలోని సిఎస్ పురంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు, పంచాయతీ వార్డు సభ్యుడు మన్నేపల్లి కార్తీక్ నాయుడు పాల్గొని లబ్ధిదారులకు గ్రామ సచివాలయ సిబ్బంది సమక్షంలో పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

- 15 లక్షల విలువ గల బంగారు ఆభరణాలు స్వాధీనం
- అరెస్టు వివరాలను వెల్లడించిన ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : ఇటీవల బాపట్ల జిల్లాలో పలుచోట్ల బస్టాండ్‌లలో దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగని బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీసులు అరెస్టు చేసి, ఆమె నుండి 15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గంటికోట పద్మ భర్త రవి(41), వైకుంటపురం, కావలి టౌన్,ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లాకు చెందిన మహిళా ఇటీవల కాలంలో జిల్లాలోని బస్టాండ్‌లలో మహిళా ప్రయాణికులను దృష్టి మరల్చి, వారి లగేజీలో దాచుకున్న పర్సులు, బంగారు ఆభరణాలను దొంగిలించే కేసులు ఎక్కువ అవ్వడంతో వాటిని ఛేదించేందుకు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎమ్.డి.మోయిన్ పర్యవేక్షణలో, ఇంకొల్లు సీఐ వై.వి రమణయ్య, ఇంకొల్లు ఎస్సై జి.సురేష్,పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల సమాచారం ఆధారంగా జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని మంగళవారం ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చాకచక్యంగా అరెస్టు చేశారు. ఆమెను విచారించగా బాపట్ల జిల్లాలోని ఇంకొల్లు, అద్దంకి, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట-1 టౌన్, కాకినాడ జిల్లాలోని తుని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఇటీవల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు. మొత్తం 5 కేసులలో రూ.15 లక్షల విలువ గల 136 గ్రాముల బంగారు ఆభరణాలను ఆమె నుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితురాలు పగటిపూట బస్టాండ్లు, ఇతర రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రధాన కూడళ్ళు, వ్యాపార సముదాయాలలో, మహిళల వద్ద ఉన్న సంచులను గమనిస్తూ ఉంటుందన్నారు. పర్సులు, సంచులలో విలువైన వస్తువులను దాచుకున్న వారిని లక్ష్యంగా చేసుకొని వారి దృష్టి మరల్చి చాకచక్యంగా వాటిని దొంగిలించి ఎవరికి అనుమానం రాకుండా ప్రశాంతంగా ఆ ప్రదేశం నుండి బయటకు వస్తుందన్నారు. నిందితురాలిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బ్యాగ్ లిఫ్టింగ్ కేసులు ఉన్నాయి అన్నారు. గుంటూరు, కృష్ణ,విజయవాడ సిటీ, పశ్చిమ గోదావరి, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు, కర్నూలు, తిరుపతి, ప్రకాశం, వైఎస్ఆర్ కడప ఇతర పలు జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో నేరాలకు పాల్పడిందన్నారు. చివరిసారిగా 2020 సంవత్సరంలో వరంగల్ పోలీసులు అరెస్ట్ చెయ్యడం జరిగిందన్నారు. ఈమెపై గతంలో 17 కేసులున్నాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14,తెలంగాణ రాష్ట్రంలో 3 కేసులున్నాయి అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంకొల్లు సీఐ వై.వి.రమణయ్య,ఎస్సై జి.సురేష్, హెడ్ కానిస్టేబుల్‌లు బి.అచ్చయ్య, జి.ప్రసాద్, కానిస్టేబుల్‌లు సిహెచ్ రత్నరాజు,ఎ.రామి రెడ్డి,బి. బాలచంద్ర,మహిళా కానిస్టేబుల్ ఆర్.నాగలక్ష్మి లను బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో చీరాల డీఎస్పీ ఎమ్.డి మోయిన్, ఇంకొల్లు సీఐ వై.వి రమణయ్య, ఇంకొల్లు ఎస్సై జి.సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కలెక్టర్ ఎ.రాజాబాబు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఎ.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో పీ.జి.ఆర్.ఎస్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా, మహిళల లైంగిక వేధింపులు, డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణ నిరోధం తదితర అంశాలపై జిల్లాకలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిగా ఉంటారని ప్రజలకు పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో కొండేపి, మార్కాపురం, వై.పాలెంనియోజక వర్గాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఐ.వి.ఆర్.ఎస్ సర్వే చేసినపుడు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడంలేదని ప్రభుత్వానికి సర్వేలు వస్తున్నాయనిఆయన అన్నారు. మండల స్థాయి అధికారులు వారంలో మూడు రోజులు ప్రజల్లో పర్య టించాలని ప్రజల సమస్యలను తెలుసు కోవాలని ఆయన చెప్పారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వ హించాలని ఆయన చెప్పారు. జిల్లాలో సురక్షిత నీరు మాసంగా ప్రకటించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ మాసం రోజులు జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీల్లో, మున్సి పాలిటీల్లో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయితీలో మున్సిపాలిటీల్లో పైప్ లైన్, త్రాగునీటి పథకాల మరమ్మ త్తులు చేపట్టి పూర్తి స్థాయిలో ప్రజలకు సురక్షిత తాగు నీరు అందిస్తున్నామని భరోసాను ప్రజలకు కల్పించాలని ఆయన చెప్పారు. ఫ్లోరైడ్ ప్రాంతాల్లో నీటి పరీక్షలు చేపట్టి ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించా లని ఆయన చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కాలేజీల్లో డ్రగ్స్ గంజాయిపై అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని ఆయన చెప్పారు. మహిళలపై లైంగిక వేధింపులు జరగ కుండా మహిళలకు, బాలికలకు అవగా హన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌ను ఒక్కొక్క అధికారి ఒక హాస్టల్‌ను దత్తత తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈనెల5న తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్‌ను నిర్వహించ దానికి చర్యలు తీసు కోవాలని ఆయన చెప్పారు. పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కు తల్లిదండ్రులు ఇద్దరూ తప్పకుండాహాజరు కావాలని ఆయన కోరారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ ,జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్ ఓబులేసు, సిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, డి.ఎస్. ఓ పద్మశ్రీ, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ పాల్గొన్నారు.

ముడుపులు అందకపోతే..తనిఖీలు

(మొదటిపేజీ తరువాయి)

విశేషం. చాలీచాలని జీతాల నుంచి ఇవ్వలేంకదా.. అందుకే పక్కదారుల్లో గుడ్లు, కందిపప్పు, బియ్యం వంటివి అమ్మితే కానీ లంచాలు ఇచ్చే పరిస్థితి లేదని అంగన్‌వాడీలు సమర్థించుకుంటున్నారు. అడిగినంత ఇవ్వకుండా ప్రశ్నించిన కార్యకర్తల సెంటర్లను టార్గెట్ చేసి వేధిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

కేంద్రాల నిర్వహణ ఇష్టారాజ్యం : అధికారులు అడిగినంత ఇస్తున్న వర్కర్లు కేంద్రాల నిర్వహణ గాలికొదిలేశారు. సమయపాలన పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అయినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అధికారులు పుచ్చుకునే లంచాల ప్రభావమే సెంటర్ల పనితీరు సక్రమంగా నడవకపోవడానికి కారణమని గ్రామస్తులు అంటున్నారు. ఉన్నత అధికారులు చర్య తీసుకుని వసూళ్ల దందాను అరికట్టి అంగన్వాడీ కేంద్రాలను పారదర్శకంగా నడపాలని కోరుతున్నారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

(మొదటిపేజీ తరువాయి)

పండుగ వాతావరణంలో నిర్వహించాలి ఇవ్వాలన్నారు.ప్రభుత్వ బడిలో మౌలిక సదుపాయాల కల్పన, యూనిఫాం, మధ్యాహ్న భోజన పథకం, నాణ్యమైన విద్యా బోధన, మంచి భవిష్యత్తు ఉంటుందనే విషయాలపై పీటీఎం కార్యక్రమంలో అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలకు మంజూరైన పరికరాలు,ఆట వస్తువులన్నింటిని పీటీఎం కార్యక్రమంలో ప్రదర్శనకు ఉంచాలని కలెక్టర్ తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలను పీటీఎంకు ఆహ్వానించాలన్నారు.ఏ పాఠశాలలోనూ ఫ్లెక్సీలు కట్టరాదన్నారు.పదో తరగతి పరీక్షల్లో 100శాతం విద్యార్థుల ఉత్తీర్ణత ఉండాలన్నారు. విద్యార్థుల సామర్థ్యం గుర్తించే సమయంలో నిర్దిష్ట జాగ్రత్తలు పాటించాలన్నారు. అపార్ ఐడి నూరు శాతం నవీకరణ చేయాలన్నారు.గ్రామీణ ప్రాంతాల మహిళల జీవనోపాదుల వృద్ధి చేయాలని కలెక్టర్ అన్నారు. సెర్ప్ ద్వారా అమలయ్యే పథకాలను పొదుపు మహిళలందరికీ చేరువయ్యేలా పర్యవేక్షించాలన్నారు. 1,200 పాడి గేదెల యూనిట్లను పొదుపు మహిళలకు మంజూరు చేయాలని ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా ఉన్నారు. ఇప్పటివరకు కేవలం 154 మాత్రమే గ్రౌండింగ్ చేయడమేమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు యూనిట్లను మంజూరు చేయడంలో పురోగతి కనిపించాలన్నారు. ఇందుకొరకు నెలవారి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.సంక్షేమ శాఖలు సమర్ధంగా పనిచేయాలని విద్యార్థులకు మేలు జరగడం లక్ష్యమన్నారు. నాణ్యమైన విద్య,వసతి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ఉద్దేశమన్నారు.సంక్షేమశాఖల అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో డిఈఓ పురుషోత్తం,డిఆర్‌డిఏ పీడీ లవన్న,జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా,జిల్లా మండల స్థాయి అధికారులు,కళాశాలల ప్రధానాచార్యులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు లాభాలు తెచ్చిపెట్టే గిరాకీ పంటలేవో ప్రభుత్వం చెప్పాలి

- డబుల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవు
- దేశీయ రైతాంగానికి నష్టం కలిగించేలా దిగుమతి సుంకాల తగ్గింపు
- లక్షల్లో నష్టాలు వస్తే, వేలల్లో పరిహారమా..
- దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టేలా జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతి ఒప్పందం
- జామాయిల్, సుబాబుల్ కర్ర కొనుగోలులో పాత విధానాన్ని అమలు చేయాలి
- పంటలకు గిట్టుబాటు ధరలపై, రైతాంగ పరిస్థితులపై కనీస సమీక్షలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : రైతాంగానికి లాభాలు తెచ్చిపెట్టే మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న పంటలేవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ మార్కెట్లో గిరాకీ పంటలు ఏవో, వాటికి ప్రభుత్వం ఏ విధంగా గిట్టుబాటు ధరలు ఇస్తుందో, వాటిని ఎలా సేకరిస్తారో, రైతాంగానికి నగదు ఎలా చెల్లిస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్లో ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేక, ఏ పంటలు వేయాలో అర్థం కాక రైతులు అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. దేశంలో రైతుల ప్రయోజనాలపై గాని, పంటల గిట్టుబాటు ధరలపై గాని, ముందస్తు ప్రణాళికలపై గాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా ఏర్పాటు చేయకపోవడం, వారికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో మిరప సాగుకు ఎకరాకు రెండు లక్షల మేర పెట్టుబడులు అయితే, ఇటీవల వచ్చిన వరుస తుఫానులతో నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. లక్షల్లో నష్టపోతే, వేలల్లో పరిహారం ఇస్తారా అని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ కాళ్ల వద్ద దేశ సార్వభౌమాధి కాకాన్ని తాకట్టు పెట్టి ఎటువంటి శాస్త్రీయత లేని జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్స్ దిగుమతికి ఒప్పందం కుదుర్చుకోవటం దుర్మార్గమన్నారు.

దీని కారణంగా దేశీయంగా క్వింటా రూ. 2400 ధర ఉన్న మొక్కజొన్న నేడు రూ.1600కు పడిపోయింది. ఎవరి ప్రయోజనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు, సంతనూతలపాడు, కొండెపి నియోజకవర్గాల పరిధిలో మూడు లక్షల క్వింటార్ల సెనగ గత రెండు సంవత్సరాలుగా కొనేవారు లేక కోల్డ్ స్టోరేజీలలో మగ్గుతున్నాయన్నారు. గత నెలలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళన సందర్భంగా మార్క్ ఫెడ్ అధికారులు శనగ కొనుగోలు కోసం ప్రభుత్వానికి అనుమతులు కోరుతున్నామని, అనుమతులు రాగానే పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్, అఖిలభారత విప్లవ రైతు సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

టిడ్కో గృహ లబ్ధిదారులకు రుణ సదుపాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహా ల్ని నిరుపయోగంగా మార్చి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేసిందని, రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరు గార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణం.. కేటాయింపు.. లబ్ధిదారులకు రుణ మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, మీడియాతో మాట్లాడారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులకు జాతీయ బ్యాంకులు ఇప్పటికీ వివిధ కారణాలతో రుణాలు మంజూరు చేయలేదని, వారికి రుణాలు అందించేందుకు కొన్ని హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. ఈజీ హౌసింగ్ ఫైనాన్స్, ఐ.ఐ.ఎఫ్.ఎల్ ఫైనాన్స్ సంస్థలు టిడ్కో లబ్ధిదారులకు రుణాలి వ్వడానికి ముందుకొచ్చాయన్నారు. ఇళ్లను సద్వినియోగం చేసుకునేవారికి నిబంధనలు సడలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని సదరు సంస్థల ప్రతినిధులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మెప్మా పీడీ, బ్యాంకు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పీఎం ఆవాస్ ఎన్టీఆర్ పథకం గడువు పొడిగింపు

విశాలాంధ్ర-కారంపూడి: గ్రామీణ పీఎం ఆవాస్ యోజన, ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం దరఖాస్తుల గడువును ప్రభుత్వం డిసెంబర్ 14 వరకు పొడిగించినట్లు కారంపూడి హౌసింగ్ ఏఈ బాబురావు తెలిపారు. మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ, ఇల్లు నిర్మించు కోవాలనుకునే అర్హులైన పేద కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు మండల కార్యాలయం లేదా గ్రామ/వార్డు సచివాలయాల్లో సంబంధిత అధికారులను సంప్రదించాలని బాబురావు సూచించారు.

రాధికా మల్లికార్జున్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున్ తల్లి అనారోగ్యంతో హైదరాబాదులో రిహాబి లి టేషన్ నందు చికిత్స పొందుతుందని తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డిలు మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

కళాశాల విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లిలోని ఓ కళాశాల విద్యార్థి హాస్టల్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు బాపట్ల జిల్లా పోతిని కొత్తపాలెంకు చెందిన సురేష్ రెడ్డి(20)గా పోలీసులు తెలిపారు. ఓ హాస్టల్లో ఉంటూ ప్రైవేట్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువు తున్నాడు. మృతదేహాన్ని తాడేపల్లిలోని ఓ ప్రైవేట్ హాస్పటల్ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పొలం వివాదంలో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గోనేపల్లి గ్రామంలో పొలం వివాదం వల్ల గతంలో జరిగిన ఇరు వర్గాల దాడి ఘటనలో శనివారం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. గతంలో ఇదే ఘటనపై 9 మందిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని, కేసు విచారణలో భాగంగా మరో ఇద్దరు పెద్దినేని శేఖర్, పెద్దినేని రమేష్‌లను అదుపులోకి తీసుకొని గిద్దలూరు కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

పెంచలయ్య హత్యను ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నెల్లూరు పట్టణం వేదాయపాలెం సమీపంలో ఆర్‌డిటి కాలనీలో సిపిఎం నాయకుడు కళాకారుడు కామ్రేడ్ కె పెంచలయ్య హత్యను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగుండూరులో మంగళవారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం మండలకార్యదర్శి టి శ్రీకాంత్ మాట్లాడుతూ గంజాయి మద్యం వలన కలిగే నష్టాలను తనపాటల ద్వారా వివరిస్తూ ప్రజలను యువతను చైతన్యం చేయడాన్ని ఒర్వలేని గంజాయి హంతక మఠాలు, వ్యాపారం చేస్తున్న ముఠా దారుణంగా హత్య చేయడం దుర్మార్గమైన చర్యఅని విమర్శించారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. గూండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జి.బసవపున్నయ్య, వెంకటేశ్వర్లు,ఏలీష, మాదాసు నాగేశ్వరరావు, యు అంజనేయులు, సామాజిక సేవాకార్యకర్త టి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులను విభజించి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలి

బీజేపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-మద్దిపాడు : రేషన్ షాపులను విభజించి నిరుద్యోగులకు రేషన్ షాపులను కేటాయించాలని బిజెపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి వెంకటరమణ తెలిపారు. మంగళవారం ఆయన మద్దిపాడులో మాట్లాడుతూ రేషన్ షాపులో బినామీలను తొలగించే నిరుద్యోగులు కేటాయించాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాప్‌లో పోస్ట్ పెయిడ్ బియ్యం అందజేస్తున్నారని చెప్పారు. రేషన్ బియ్యాన్ని పేదలు ఉపయోగించుకుంటే విటమిన్స్ అన్ని పుష్కలంగా ఉంటాయని తెలిపారు. రేషన్ షాపులో పెద్ద గ్రామాల్లో విభజించి ఎస్సీ, ఎస్టీ బీసీ నిరుద్యోగులకు కేటాయించాలని చెప్పారు. అర్హులైన పేదలకు అంత్యోదయ కార్డులు 35 కేజీల బియ్యం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పోషకాహార విలువలు రేషన్ బియ్యంలో ఉంటాయని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హంతకులను శిక్షించాలని నిరసన

విశాలాంధ్ర-మద్దిపాడు : పెంచలయ్య హత్యకు కారకులను వెంటనే శిక్షించాలని సిపిఎం మండల నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, కనపర్తి సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన మద్దిపాడులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు సిపిఎం కార్యకర్త, ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం బాధాకరమన్నారు. యాంటీ డ్రగ్స్ ఉద్యమాలలో చురుగ్గా పనిచేస్తుండటంతో గంజాయి ముఠా కక్షపూరితంగా దాడి చేసి హత్య చేశారన్నారు. వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకుమాను సుబ్బారావు, ఉబ్బా వెంకటేశ్వర్లు, కాసిం, విక్రం, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

బాపట్ల పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.680/2025/ఇ1 తేది.01.12.2025

బాపట్ల పురపాలక సంఘమునకు సంబంధించిన అభివృద్ధి పనులను చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు విధానము ద్వారా అర్హత గల రిజిష్టరు కాంట్రాక్టరు దారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.tender.apeprocurement.gov.in (procurement place) వద్ద చూడగలరు మరియు ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత విభాగము నందు అడిగి తెలుసుకొనగలరు.

పనుల సంఖ్య :- 10

అంచనా విలువ :- రూ.30,00,674/-

1) టెండరు బిడ్లు ప్రారంభపు తేది : 02.12.2025 ఉదయం 10.00 గం॥లకు
2) టెండరు బిడ్లు వేయుటకు ఆఖరు తేది : 05.12.2025 సాయంత్రం 4.00 గం॥లకు
3) టెండరు బిడ్లు స్వీకరించు చివరి తేది : 05.12.2025 సాయంత్రం 5.00 గం॥లకు

కమిషనరు, బాపట్ల పురపాలక సంఘం

తీరిన చిరకాల స్వప్నం

- జనవరి ఒకటి నుండి జిల్లా పాలన
- 2027 నాటకి వెలుగొండ జలాలు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - గిద్దలూరు : పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల స్వప్నం మార్కాపురం జిల్లా అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం జిల్లాను ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు వేలాదిమంది పాల్గొన్నారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ హోరెత్తింది. ర్యాలీ అనంతరం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు ఎమ్మెల్యే పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కాపురం జిల్లా గా ప్రకటిస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారమే నేడు జిల్లాను ప్రకటించటం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. డిసెంబర్ 30 నాటికీ అధికార యంత్రాంగం మార్కాపురం జిల్లాకు మార్పు చేసి, జనవరి 1 నుండి నూతన జిల్లా నుండే పరిపాలన కొనసాగుతుందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, 2027 నాటికీ వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా లక్ష 20 వేల ఎకరాలకు సాగునీరు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వెనుకబడిన గిద్దలూరును కూడా 2027 నాటికీ డివిజన్ చేస్తానని సీఎం హామీ ఇచ్చారన్నారు. రాబోయే భావితరాలకు భవిష్యత్తును అందించటమే లక్ష్యంగా తమ పాలన కొనసాగుతుందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి విద్యార్థుల భవితకు కృషి చేస్తున్నారన్నారు.. మార్కాపురం జిల్లా సాధనలో గిద్దలూరు జేఏసీ నాయకుల కృషి అభినందనీయమని గతంలో వారు 51 రోజుల పాటు జిల్లా సాధన కోసం అహర్నిశలు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జేఏసీ నాయకులు, విద్యార్థులు, ఎన్డీయే కూటమి నాయకులు, మాజీ సైనికులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలో విజేతగా నిలిచిన జగన్ టీం

మహిళల త్రో బాల్ విజేతగా సురె జ్యోతి జట్టు

విశాలాంధ్ర - తర్లుపాడు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి క్రికెట్ పోటీలను తర్లుపాడు మండల స్థాయిలో విద్యాశాఖ అధికారులు దేవరకొండ సుజాత,అచ్యుత సుబ్బారావు,తర్లుపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ లు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రిబ్బన్ కట్ చేసి క్రికెట్,త్రో బాల్ ఆటలను ఘనంగా ప్రారంభించారు. మండలంలోని పురుష ఉపాధ్యాయులకు క్రికెట్,మహిళా ఉపాధ్యాయునిలకు త్రోబాల్ ఆటలను నిర్వహించారు.కశెట్టి జగన్ ఒక జట్టు కెప్టెన్‌గా, బొప్పరాజు శ్రీనివాసరావు ఇంకొక జట్టు కెప్టెన్గా, మండల స్థాయిలో ఉపాధ్యాయులు రెండు టీములుగా ఏర్పడి క్రికెట్ ఆడడం జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసినటువంటి బొప్పరాజు టీం 12 ఓవర్లలో 84 పరుగులు చేశారు. తదుపరి బ్యాటింగ్ చేసిన జగన్ టీం 11 ఓవర్లలో 85 పరుగులు చేసి విజేతగా నిలిచారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్టు డివిజన్ స్థాయిలో ఈనెల 13వ తేదీ మార్కాపురంలో ఆడటానికి ఎంపికయ్యారు.క్రికెట్లో విజేతలుగా నిలిచిన జగన్ జట్టుని, త్రో బాల్‌లో విజేతలుగా నిలిచిన సురె జ్యోతి జట్టుని అధికారులు అభినందించారు.

విద్యా బోధకులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-దొనకొండ: 2025-26 సంవత్సరానికి గాను విద్యా బోధకులకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎన్.సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బట్టేపాడు, చందవరం, యర్రబాలెం జనరల్, భూమనపల్లి ఎస్సీ, వల్లభనేనిపల్లి, కట్టకిందిపల్లి, చిలకలపల్లి, పివిపురం, నల్లబోతులవారిపాలెం జనరల్, దొండపాడు గ్రామాల్లోని ఎంపీపీఎస్ పాఠశాలల్లో మరియు లక్ష్మీపురం డీపీఈపీ ఎంపీపీఎస్‌డబ్ల్యూలో ఎస్‌జీటీ పోస్టులు, ఇండ్లచెరువు ఎంపీయుపీఎస్, మంగినపూడి జడ్‌పీహెచ్‌ఎస్‌లో ఏస్‌ఏ హిందీ పోస్టులకు ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఈ నెల 5వ తేదిలోగా స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. యర్రబాలెంలో ఎంపికైన బోధకులు మండలంలో అవసరమైన చోట పని చేయాల్సి ఉంటుందన్నారు. 5 నెలల పాటు బోధించే ఎస్‌జీటీలకు రూ.10 వేలు, ఎస్‌ఏలకు రూ.12,500 వేతనం అందజేస్తామని, ఈ అవకాశాన్ని అర్హులైన బోధకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మర్రిపూడి మండలంలోని పన్నూరు పంచాయతీలో గల నిమ్మాపురం గ్రామంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మరిపూడి మండల పశు వైద్యాధికారి డాక్టర్ మంచి కల మని శేఖర్ 400 గొర్రెలు మేకలు గేదెలకు నట్టల నివారణ మందు తాపించారు. పలు గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో ఉన్న పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల గురించి పోషకులకు తెలియజేశారు. పశువులు గొర్రెలు మేకలలో వచ్చేది వ్యాధు లు నివారణ చర్యలపై పోషకులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ సంస్థ మండల కోఆర్డినేటర్ గురజాల విజయభాస్కర్, పన్నురు రైతు సేవ కేంద్రం ఇంచార్జ్ నీలం రవికుమార్ గోపాలమిత్ర పోతురాజు, నాయకులు పోకలు తిరుపతిరెడ్డి, పి.గోపాల్ రెడ్డి, వై రంగారెడ్డి పోషకులు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అండర్ 14 హ్యాండ్ బాల్ పోటీలకు గొట్లగట్టు పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్ల గట్టు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మొలక చిరుత అను విద్యార్థి ఎస్ జి ఎఫ్ అండర్ 14 హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2026 జనవరి నెలలో జరగనున్న జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ఈ విద్యార్థి తలపడనున్నట్లు హెచ్ఎం పేర్కొన్నారు. 69వ అంతర్ జిల్లాల పాఠశాలల పోటీలు అన్నమయ్య జిల్లా లోని సేకాం కళాశాలలో నవంబర్ నెలలో 30 తేదీ వరకు జరిగిన హ్యాండ్ బాల్ క్రీడల్లో ప్రకాశం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి, జాతీయస్థాయికి పోటీలకు ఎంపికయ్యారన్నారు. జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేందుకు తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఝాన్సీ రాణి విద్యార్థి చిరుతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు.

శతకోడు మాజీ సర్పంచ్ సుబ్బారావు మృతి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని శత కోడు మాజీ సర్పంచ్ బందెల.సుబ్బారావు మంగళవారం మృతి చెందారు. సుబ్బారావు పార్థీవదేహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు భరోసా కల్పించారు. ఎంపిపి కందుల.వెంకటయ్య, టిడిపి మండల కన్వీనర్ పోట్ల.గోవిందు, సీనియర్ నాయకులు కాకర్ల.కోటయ్య, బోగోలు.సుబ్బారెడ్డి, పయ్యావుల.ప్రసాద్, మెడికొండ.లక్ష్మీ నారాయణ, సోమేపల్లి.సుబ్బారావు సంతాపం తెలిపారు.

రామాపురంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-దొనకొండ: వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి నాయకత్వంలో మండలంలోని రామాపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేస్తున్న కూటమి ప్రభుత్వం దోరణిని నిరసిస్తూ జరిగిన ఈ సంతకాల సేకరణలో సర్పంచ్ గొంగటి వెంకటసుబ్బమ్మ, గొంగటి మహేష్‌రెడ్డి, కప్పురం హర్షవర్ధనరెడ్డి, కొండెబోయిన ఆదినారాయణ, రాచగొర్ల సుబ్బయ్య, వేముల గురవయ్య, మురికిపూడి దేవయ్య గ్రామస్తులకు ప్రభుత్వ కాలేజీల ఆవశ్యకతను వివరించారు. ప్రవేటుపరం చేస్తే ఉచిత వైద్యంతో పాటు ఉచిత మెడికల్ సీట్లు పేదలకు దూరమవుతుందని, ప్రభుత్వమే కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టే వరకు కలిసి పోరాడుదామంటూ వారు పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో ప్రజలు సంతకాలు చేసి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చలో విజయవాడ.. జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి ధర్నా చౌక్ వరకు బుధవారం జరిగే అగ్రిగోల్డ్ బాధితుల 'ఆవేదన యాత్ర', ధర్నా చౌక్‌లో జరిగే 'ఆవేదన దీక్షలలో' అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుంచి అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు సారథ్యంలో అనేక శాంతి యుత పోరాటాలు జరపడం వలన మరణించిన 142 మంది బాధిత కుటుంబాలకు రూ.5 లక్షలు చొప్పున గత టీడీపీ ప్రభుత్వం హయాంలో చంద్ర బాబు నాయుడు ఎక్స్‌గ్రేషియా చెల్లించారన్నారు. రూ.250 కోట్లు కార్పస్ ఫండ్‌గా ఇచ్చారని, రూ.10 వేలు, రూ.20 వేలు లోపు వారికి జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి రూ.906 కోట్లు బాధి తులకు ఇచ్చి మిగిలిన వారికి మొండి చేయి చూపిం చారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి బాధితునికి చివరి పైసా వచ్చేవరకు అండగా సీపీఐ ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫె స్టోలో పెట్టిన విధంగా బాధితులకు అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి వెంటనే న్యాయం చేసి, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అగ్రిగోల్డ్ ఆస్తులు వెంటనే అమ్మి బాధితులకు సత్వర న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, సమర్థత, నమ్మకం కలిగిన ఉత్తమ అధికారుల బృందంతో ప్రత్యేక సిట్‌ను ఏర్పాటు చేయాలని, కాల పరిమితి విధించాలని, సమస్య పరి ష్కారం అయ్యేవరకు ట్రాన్స్‌ఫర్స్ లేకుండా తగినంత మంది అధికా రులను సీఐడీకి కేటాయించాలని, కంపెనీ ఆస్తుల మ్యుటేషన్ను తగినంత వేగంగా పూర్తి చేసి, ఆస్తులు అమ్మకాన్ని వేగవంతం చేయాలని, కోర్టు పర్యవేక్షణలో ప్రముఖ కంపెనీల ద్వారా ఆక్షన్ నిర్వహించాలని, 2015 ముందు రిజిస్టర్ చేయించుకున్న ఇళ్ల స్థలాలను, అపార్ట్మెంట్ ప్లాట్లను అటాచ్‌మెంట్‌ల నుంచి తొలగించి ఆయా యజమానులకు అందించాలని, కంపెనీ యాజ మాన్యం వారి కుటుంబ సభ్యుల పేర్లతో దాచిన బినామీ ఆస్తులన్నిటిని స్వాధీనం చేసుకుని వెంటనే అబ్సల్యూట్ చేయించాలని, ఈ కాలంలో మరణిం చిన అర్హత కలిగిన బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషి యా ఇప్పించాలని, మరొక బాధితుని మరణం జర క్కుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొలస వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిశోధన కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జీడి మామిడిలో నూతన వంగడాలను అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు.జీడిమామిడి పరిశోధన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలిం చారు.జీడి మామిడి అంటుమొక్కల ఉత్పత్తి నర్సరీని ఆయన పరిశీలించారు.పరిశోధన కేంద్రాల్లో లాబరేటరీ పరికరాలు,పరికరాల పని తీరును అడిగి తెలుసుకున్నారు.జీడి మామిడి నూతన వంగడాలపై జరుగుతున్న ప్రయోగాలను ఆయన పరిశీలిం చారు. జీడి విత్తనాలను పరిశీలిం చారు. ముంథా తుపాను సమయంలో భారీ వర్షాలకు కూలిన పరిశోధన కేంద్రం ప్రహరీ గోడను ఆయన పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది,కూలీలతోనూ ఆయన మాట్లాడారు.జీడి మామిడిలో ఉత్పత్తులు పెరిగేలా ప్రయోగాలను విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాపట్ల పరిశోధన కేంద్రంలో ఉత్పత్తి చేసే అంటు మొక్కలను శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, అటవీశాఖ కార్పొ రేషన్‌కు పంపుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఒక్కొక్క మొక్క రూ. 50లకు విక్రయిస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు.ఇక్కడ జరుగు తున్న ప్రయోగాల ఫలాలను రాష్ట్రవ్యాప్తంగా అందించాలన్నారు. ఆయన వెంట ఉద్యానవన సీనియర్ శాస్త్రవేత్త, పరిశోధన కేంద్రం అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ కాలనీ అభివృద్ధికి శ్రీకారం

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చొరవతో యనమదల ఎస్సీ కాలనీ అభివృద్ధికి టిడిపి నాయకులు శ్రీకా రం చుట్టారు.గ్రామ టిడిపి నాయ కులు సింగ్ చంద్రశేఖర్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా స్పంది౦చిన ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద రూ.20 లక్షల నిధులను కేటాయింపునకు సహకరిం చారని, వెంటనే పనులు ప్రారంభించా మని చంద్రశేఖర్ తెలిపారు.కాలనీలో సైడ్ కాలవలు సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి సహక రిస్తున్న ఎమ్మెల్యే ఏలూరికి టిడిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ టిడిపి నాయకులు దొడ్డ అప్పారావు, పి.కృపారావు, ఇంచార్జ్ ఎంపీడీవో పిటివి కృష్ణపల్లె పోగు సాల్మన్, గరికపూడి చిన్నభూషణం, గరికపూడి నాగభూషణం కే.వెంకట్రావు తదితరులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు పూర్తి

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజీని రూ. 25 లక్షలతో అభివృద్ధి చేసిన సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ గోబరాజు కృష్ణ కుమారి,కాలేజీ అధ్యాపకులు సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల శిథిలావస్థకు చేరడమే కాకుండా సరైన వసతులు తరగతులలో విద్యార్థులకు లేకపోవడం తో ప్రస్తుత విద్యా విధానానికి అనుగుణంగా అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ మంత్రి సత్యప్రసాద్ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు. కళాశాలను మంత్రి సందర్శించి కళాశాల అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేస్తానని ఇటీవల కళాశాలలో జరిగిన సమావేశంలో మంత్రి ప్రస్తావించారు. దీంతో కళాశాల భవనాలను ఆధుని కరించి ప్లాస్టింగు, సున్నాలు, రంగులు వేయించి ప్రతి గదిలోను విద్యార్థు లకు టేబుల్స్,బ్లాక్ బోర్డులు, సీసీ కెమెరాలు వంటివి ఏర్పాటు చేశారు. ఆధునిక వసతులతో కళాశాలను సుందరంగా తీర్చిదిద్దారు.

విద్యా వాలంటీర్ల పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-కర్లపాలెం : కర్లపాలెం మండలం ఎంవి రాజుపాలెం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు విద్యా వాలంటీర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా నియమిస్తున్నట్లుగా మండల విద్యాశాఖ అధికారి టియు మనో రంజని తెలిపారు.ఆ పాఠశాలలో తెలుగు,ఇంగ్లీష్, బైలాజికల్ సైన్స్,సోషల్ స్టడీస్ ఆ నాలుగు పోస్టులుకి వాలంటీర్లు దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలి పారు. కావున అర్హత కలిగిన వారు డిసెంబర్ 3,4లో తేదీల్లో సంబంధిత పత్రాలతో మండల విద్యా మండల కేంద్రం కర్లపాలెంలో ఉన్న ఎంవీరాజు పాలెం ఆఫీస్‌లో సంప్రదించగలరని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియమకానికి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : 2025-26 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని ఉన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఆర్.శోభా చంద్,జి.శేషు గోపాలం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తులను ఈ నెల 5 లోగా నిజాంపట్నం ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని వారు తెలిపారు.నక్షత్రనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (హిందీ) ఒక పోస్టుకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ అవసరం ఉన్నట్లు చెప్పారు.అభ్యర్థుల ఎంపికను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి కమిటీ మెరిట్ ఆధారంగా జరుగుతు ందని,స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.ఎంపికైన ఇన్స్ట్రక్టర్లు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయాల్సి ఉంటుందని,నెలకు రూ.12,500 గౌరవ వేతనం అందజేస్తారని తెలిపారు. డిసెంబరు 8 నుండి మే 7,2026 వరకు 5 నెలలపాటు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అర్హతగల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - యద్దనపూడి : 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను మండలంలో ఖాళీగా ఉన్న ఉన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియా మకానికి గాను అర్హులయిన అభ్యర్థులు ఈ నెల 5 లోగా యద్దనపూడి ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంఈఓ పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిహెచ్ గోపి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో మొత్తం నాలుగు పోస్టులు ఖాళీ ఉన్నాయని,పివిస్ గవర్నమెంట్ హైస్కూల్ పోలూరులో స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్-1 స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్-1,జడ్.పి.హెచ్.ఎస్ గన్నవరంలో స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్-1 ఖాళీ,జీకే, ఎం.కె. జెడ్పిహెచ్ఎస్ పూనూరు లో స్కూల్ అసిస్టెంట్ బయలాజికల సైన్ పోస్ట్-1 భర్తీ చేయనున్నట్లు తెలి పారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి కమిటీ మెరిట్ ఆధారంగా ఎంపికలు చేస్తారన్నారు.స్థానిక అభ్య ర్థులకు ప్రాధాన్యత ఉంటుందని, ఎంపికయిన 5 నెలల పాటు పనిచేయాల్సి ఉంటుందన్నారు.ఈ పోస్టులు తాత్కాలిక మేనని, నెలకు 12,500 రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తార న్నారు. ఎంపికైవారు ఈ నెల 8 నుండి 2026 మే 7 వరకు 5 నెలల పాటు పాఠశాలల్లో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హతగల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు,సిహెచ్ గోపి తెలిపారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో చల్ల గుండ్ల చంద్రమౌళి,అంజలిల ఆర్థిక సహకారంతో చల్లగుండ్ల వీరాస్వామి జ్ఞాపకార్థంగా మార్టూరులోని వెంక య్య ఆశ్రమంలో పేదలకు అన్నదానం, స్వీట్లు, ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, కార్యదర్శికు చెరుకూరి నాగేశ్వ రావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, రొటేరియన్ కొర్రపాటి సుబ్రహ్మణ్యం చల్లగుండ్ల అంజలి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పలకు చద్ది కార్యక్రమం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో గత నెల ఐదో తేదీ నుండి డిసెంబర్ 15వ తేదీ వరకు 41 రోజుల పాటు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవస్థానంలో మాలదారులకు దాతల సహాయ సహకారాలతో గత కొన్ని సంవత్సరాలుగా చద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎంతమంది స్వాములు వచ్చినప్పటికీ రుచిగా,సుచిగా భోజనాన్ని ఏర్పాటు చేయడంలో సంస్థ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాగుల పున్నారావు చూపుతున్న చొరవ అభినందనీయమని దాతలు చెప్పారు.మంగళవారం స్థానిక కస్తూరి పేటకు చెందిన స్వాముల సహాయ సహకారాలతో మాలదారులకు ఘనంగా చద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ముందుగా గణపతి పూజతో మొదలుకొని పడిపూజ వరకు స్వాములు భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఉయ్యూరు రవీంద్రబాబు, సభ్యులు పేరం ఉమామహేశ్వరరావు,బెల్లంకొండ ముక్తేశ్వర రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వమిత్వ సర్వే పురోగతిపై సమీక్ష

విశాలాంధ్ర-సంతమాగులూరు : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే,మ్యాపింగ్ కోసం ఏర్పాటు చేసిన పథకమే స్వమిత్వ సర్వే అని, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లకు డిప్యూటీ ఎంపీడీవో శివరామకృష్ణప్రసాద్ దిశానిర్దేశం చేశారు. మంగళ వారం సంతమాగులూరు మండలం పరిధిలోని పంచాయతీ సిబ్బందికి స్వమిత్వ సర్వే,స్వర్ణ పంచాయతీ,మొబైల్ నంబర్, ఆధార్ అప్డేట్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఏ మేరకు సర్వే పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. అందరూ నూరు శాతం లక్ష్యాలను అధిగమించాలని,అందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే ద్వారా ఆర్థిక లావాదేవీలు పెంచుతూ కచ్చితమైన భూ రికార్డులను అందించడం వలన ఆస్తి వివాదాలు ఉండవని చెప్పారు. అంతే కాకుండా ప్రణాళికాబద్ధంగా ఆదాయ సేకరణను క్రమబద్ధీ కరించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తి హక్కుల గురించి నివాసి తులకు తెలియజేయడమే ఈ పథకం ఉద్దేశమని పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - అద్దంకి : డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని సీఐ సుబ్బ రాజు అన్నారు.మంగళవారం మండలంలోని సింగరకొండ పాలెంలో కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా ర్థులు గ్రామంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థుల ద్వారానే సమాజంలో మార్పు వస్తుందన్నారు.మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మాదక ద్రవ్యాల విని యోగం వల్ల ఆరోగ్యం చెడిపోవడంతో పాటు భవిష్యత్తు అంధకారమవుతుంద న్నారు. ప్రతి ఒక్కరు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని షర్మిల రాణి పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం

విశాలాంధ్ర - రేపల్లె : స్థానిక ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రేపల్లెలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని రెడ్ రిబ్బన్ క్లబ్, ఇండి యన్ రెడ్‌క్రాస్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ ఎస్, సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కళాశాల నుండి తాలూకా కార్యాలయం వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వాలంటీర్లు ప్రజల్లోకి వెళ్లి నినాదాలు చేస్తూ ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు.ఈ ర్యాలీలో రేపల్లె పట్టణ ప్రజలకు,ప్రయాణికులకు ఎయిడ్స్‌పై జాగృతి సందేశాలను చేరవేశారు.రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం. బుజ్జిబాబు ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించి యువతలో అవగాహన పెంపుదల అవసరాన్ని వివరించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ ఎం.దాసు, ఎన్‌సీసీ అధికారి కె.బాలగురవయ్య,అలాగే ఎన్‌సీసీ క్యాండెట్లు,వాలంటీర్లు ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-చిన్న గంజాం : చిన్నగంజాం మండలం,పెద్దగంజాం గ్రామంలోని జెడ్పీహెచ్ ప్రభుత్వ పాఠశాలలో మాదకద్రవ్యాల నియం త్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎస్సై ఎం.హరిబాబు మాట్లాడుతూ యువతను డ్రగ్స్‌కు పూర్తిగా దూరం చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.నేటి యువతలో మాదకద్రవ్యాల పై ఆకర్షణ పెరుగు తున్నందున అనేక కుటుంబాలు దాని ప్రభావంతో ఇబ్బం దులు పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించిన తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. విద్యార్థులు లేదా చిన్నారులు ఎక్కడైనా మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.తమ పిల్లలు కాదుగా మనకేం? అనే నిర్లక్ష్య భావన సమాజానికి హానికరమని,రాబోయే రోజుల్లో మన పిల్లలు కూడా డ్రగ్స్ బారిన పడితే కష్టాలు అర్థమవుతాయని హెచ్చరించారు.ఇప్పటికే ఈగిల్ టీమ్ ఆధ్వర్యంలో అనేక మందిని గుర్తించి కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొస్తున్నట్టు తెలిపారు.మాదకద్రవ్యాలు విక్రయిస్తూనే గాని, వినియోగిస్తున్నా గాని ఎవరిని గమనించిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదాన్ని పలికించారు.

రోగికి సీఎం సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర-వేటపాలెం : అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దేశాయిపేట గ్రామానికి చెందిన నిమ్మని వెంకట పిచ్చయ్య రాష్ట్ర ప్రభుత్వం పెద్ద సహాయం అందించింది.ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.6లక్షలను ఎల్‌ఓసి రూపంలో మంజూరు చేయించడంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య కీలక పాత్ర పోషించారు.పిచ్చయ్య ఆరోగ్య స్థితి ప్రజల్లో ఆందోళన రేకెత్తించిన నేపథ్యంలో,వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చికిత్సకు ఇబ్బందితో ఈ సమస్యను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో,అత్యవసర వైద్య అవసరాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే స్పందించింది. సీఎం సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సాయం పిచ్చయ్య వైద్య చికిత్సకు గొప్ప సహకారంగా మారనున్నది.ఈ నిర్ణయం అత్యవసర వైద్య అవసరాల కోసం కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రమాణాన్ని మరోసారి తెలియ జేసింది.సాయం పొందిన పిచ్చయ్య కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్ర బాబు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సహకారం తమ గ్రామ ప్రజల పట్ల చూపుతున్న కర్తవ్యబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

'కోటా ప్రసన్న'కు బంగారు పతకం

విశాలాంధ్ర - పర్చూరు : అవధూత దత్త పీఠము మైసూరు వారు దేశ స్థాయి లో నిర్వహించిన భగవత్ గీత ఆధ్యాత్మిక జ్ఞానానికి ప్రతీకగా నిలిచే ఆన్ లైన్ పరీక్షల్లో పర్చూరుకు చెందిన కోటా ప్రసన్న ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి దత్త పీఠాధీశులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి చేతులు మీదుగా ప్రశంసాపత్రం, బంగారు పతకం పురస్కారంగా అందుకున్న రోటరీ పూర్వ అధ్యక్షులు, సామాజిక సేవాకర్త కోటా శ్రీనివాసరావు ధర్మపత్ని, పర్చూరు మండల పరిషత్ ఉపాధ్యాక్షురాలు కోటా ప్రసన్నకు గ్రామస్తులు, శ్రేయోభిలాషులు, బంధువులు అభినంద నలు తెలిపారు. భగవద్గీత పోటీలలో విజేతగా నిలిచి స్వామీజీ చేతులు మీదుగా మైసూరు దత్త ఆశ్రమంలో అవార్డు అందుకోవటం భగవంతుని సంకల్పంగా భావిస్తున్నానని ప్రసన్న తెలిపారు.వీరి వెంట కోటా శ్రీనివాసరావు,కుమార్తె డాక్టర్ ఆశాలత ఉన్నారు.

సోషల్ స్టడీస్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ఉప్పుటూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఖాళీగా ఉన్న సోషల్ స్టడీస్ టీచర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మండల విద్యాధికారి శివ కోటేశ్వర రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌గా ఈనెల 8వ తేదీ నుండి విధులలో చేరి 2026 మే నెల 7వ తేదీ వరకు ఐదు నెలలు కాల పరిమితి ఉంటుందని,నెలకు రూ.12,500 గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లిస్తుందని,ఔత్సాహికులు దరఖాస్తులను మండల విద్యాధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు.

సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

– మంత్రి అనగాని సత్యప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్రంలో పేద,మధ్య తరగతికి చెందిన వారెవరూ,వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.మంగళవారం స్థానిక కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ పేదవారి ఆరోగ్య పరిరక్షణ కోసం,ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని,సీఎం చంద్రబాబు ఈ సంక్షేమ పథకానికి అత్యంత ప్రాధాన్యాత ఇస్తున్నారని, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీల పంపిణీలో ఎటువంటి జాప్యం ఉండరాదని ఆయన అధికారు లను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన క్షేత్రస్థాయి ఆచరణలో సత్ఫలితాలని స్తోందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రేపల్లె నియో జకవర్గంలో కూడా,అనారోగ్యానికి గురైన పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన 877 మందికి, ఇప్పటికే రూ.9,11,08743ల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ఓసీలను పంపిణీ చేశారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద,మధ్యతరగతి ప్రజల జీవితాలను మెరుగుపర్చ డమే తమ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. రేపల్లె రూరల్ 25 మందికి రూ.రెండు కోట్ల 32 లక్షల 18,432, నగరం 109 మంది రూ.రెండు కోట్ల ఎనిమిది లక్షలు 32వేల 528, నిజాంపట్నం లో 71 మంది రూ.ఒక కోటి 96 లక్షల 76,342, చెరుకుపల్లి 158 మందికి రూ.ఒక కోటి 65 లక్షలు, రేపల్లె టౌన్ 141 మంది రూ.ఒక కోటి ఏడు లక్షల 55వేల 543లు అందజేసినట్లు మంత్రి తెలిపారు. తెలుగుదేశం నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్ పట్టివేత

విశాలాంధ్ర - చీరాల : చీరాల డివిజన్ పరిధిలో అనుమతులు లేని ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) స్పష్టం చేశారు.ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై రెవెన్యూ, పోలీసు శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోను న్నట్లు తెలిపారు.మంగళవారం కొత్తపేట మన్నం అపార్ట్‌మెంట్ సమీపంలో అనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను ఆర్డీవో స్వయంగా గుర్తించి పట్టుకున్నారు.తరువాత ఆ వాహనాన్ని తదుపరి చట్టపరమైన చర్యల కోసం వేటపాలెం పోలీసులకు అప్పగించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను కచ్చితంగా అమలు చేస్తున్నామని, ప్రజలందరూ ఈ నిబంధనలకు సహకరించాలని ఆర్డీవో కోరారు. నిర్మాణాల కోసం ఇసుకను తరలించాలను కునే వారు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందిన తరువాత మాత్రమే రవాణా చేయాలని సూచించారు.

నిత్యావసర సరుకులు వితరణ

విశాలాంధ్ర-అద్దంకి : సింగర కొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమానికి రోటరీ క్లబ్ సింగర కొండ ఆధ్వర్యంలో రొటేరియన్ పసుపులేటి ఆంజనేయులు మంగళవారం నిత్యావసర సరుకులు వితరణ చేశారు.రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణచంద్రరావు,కార్యదర్శి అలహరి ప్రసాద్, సంధి రెడ్డి శ్రీనివాసరావు చప్పిడి వీరయ్య అంజాద్ భాష పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భద్రతకు అండగా సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర - మార్టూరు : పేదలకు చికిత్స అనే మాట బరువయ్యే ఈ రోజుల్లో,ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) భారీ ఆదరణగా భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, గుంటూరు టీడీపీ సీనియర్ నేత గల్ల రామచంద్ర రావు అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన 63 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గల్ల రామ చంద్రరావుతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.సంక్షేమం పైనే ప్రధాన దృష్టి పెట్టిన ప్రభుత్వం, వైద్యం కోసం ఇబ్బంది పడే కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.గతంలో 2014-19 కాలంలో 10 కోట్ల సీఎం సహాయ నిధి అందిస్తే ఈ 14 నెలల్లో రూ.10,40,28,859 విలువైన సీఎంఆర్ఎఫ్ సహాయం అందించటం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రతి మనిషి ప్రాణం విలువైనదని,డబ్బు లేక చికిత్స ఆగిపోవడం మా ప్రభుత్వం అసలు సహించదన్నారు.అత్యవసర ఆరోగ్య సేవలు అందించడంలో సీఎంఆర్ఎఫ్ అమూల్యమైన పాత్ర పోషిస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు శ్రీహరి,శ్రీహరి,నాయుడు హనుమంతరావు, రంగయ్య చౌదరి, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ఉపాధిహామీ పథకానికి పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు. మండలంలోని నల్లమోతు వారిపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై జరిగిన గ్రామ సభలో ఆయన పాల్గొని ఉపాధి హామీ పథకం కింద రాబోవు ఆర్థిక సంవత్సరం 2026-2027లకు పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలన్నారు.గ్రామ సభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు విధివిధానాల గురించి ఏపిఓ శ్యాం వివరించి,గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ రైతుల సహకారంతో గుర్తించిన పనుల జాబితాను వివరించటంపై గ్రామస్తు లతో పాటు ఆయన సంతృప్తిని వ్యక్తపరిచారు.ఎంపీటీసీ తాండ్ర,ఎంపిడిఓ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పని పథకం యొక్క జాబ్ కార్డులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.గ్రామ సభ నిర్వహణపై ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కొంత అసహనాన్ని అసంతృప్తిని వ్యక్తపరిచారు.గ్రామ సభలు జరిగేటప్పుడు సరైన వసతులు కల్పించకుండా నామమాత్రంగా గ్రామ సభలు జరుపుతూ అరకొర వసతులు కల్పించటం బాధాకరం అన్నారు.గ్రామ సభలకు వచ్చే రైతులు కూర్చోవడానికి కుర్చీలు చాలాకపోవడం,మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయకపోవటం,సభా సమయంలో ఆకస్మిక ఇబ్బందుల పరిష్కారం కోసం మెడికల్ కిట్స్ ప్రదర్శించకపోవటం మొదలగు కనీస సౌకర్యాలను కూడా విస్మరించి సభలు ఏర్పాటు మంచి పరిణామం కాదు అని తెలియజేసి,అన్ని గ్రామాలలో భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ స్థాయి అధికారులకు మండల అభివృద్ధి అధికారికి సూచించారు.ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఏపిఓ శ్యాం,సెక్రెటరీ షాహిన్ సుల్తాన్ బేగం,టీడీపీ యూనిట్ ఇంచార్జి మాదా శ్రీనివాసరావు,టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జ్ మునిపల్లి చిన్నా,జనసేన ఇంచార్జి గరిగంటి శ్రీనివాసరావు,సాయిని రాంబాబు,ఫీల్డ్ అసిస్టెంట్ షాలిని మొదలగువారు పాల్గొన్నారు.

కౌశలం సర్వే

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వంతులైన నిరుద్యోగ యువతకు వర్క్ ఫ్రం హోం ఉద్యోగావ కాశాలు కల్పించే ఉద్దేశంతో కౌశలం సర్వే నిర్వహించిందని జి.ఎస్.డబ్ల్యు.ఎస్. ఆఫీసర్,డిడిఓ విజయలక్ష్మి అన్నారు.అందులో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మంగళవారం ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహించారు.బాపట్ల మండలం వెస్ట్ బాపట్ల గ్రామ సచివాలయంలో జరిగిన పరీక్షల తీరును విజయలక్ష్మి పరిశీలి ంచి, పరీక్షని విజయ వంతంగా పూర్తి చేసిన ఆసోది రవీంద్ర భారతిని అభినందించారు.మండల జి.ఎస్.డబ్ల్యు.ఎస్ ఆఫీసర్ పల్నాటి శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో డిప్యూటీ కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-తాళ్లూరు: కస్తూరిభా గాంధీ పాఠశాలను డిప్యూటీ కలెక్టర్ ఎ కుమార్, ఎంపీడీఓ అజిత, ఎంఈఓ జి సుబ్బయ్య లతో కలిసి మంగళవారం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మోను ను పరిశీలించారు. పాఠశాలలో వసతి, శుభ్రత ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తూ మోను ను రుచిత, శుచిగా ఉండేలా చూస్తుందని అందుకు అనుగుణ ంగా మంచిగా భోజనం తయారు చేసి పెట్టి ఇంటిని మై మరపించేలా విద్యార్థులను చూసుకో వాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా కృషి చెయ్యాలని కోరారు. ప్రత్యేకించి పదవ తరగతి విద్యార్థులు మరింత కృషి చెయ్యాలని చెప్పారు. బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఇతర వ్యవహాలపై ప్రత్యేక అవగాహన కలిగి సమాజాన్ని ఎదుర్కోవాలని చెప్పారు. ఎమైనా సమస్యలు ఉంటే తక్షణమే తెలిపి తగిన సహాయం పొందాలని కోరారు. భోజనం చేసి మోను పై సంతృప్తి వ్యక్తం చేసారు. కస్తూరిభా ప్రిన్సిపాల్ సుజిత, ఆర్ఐ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-చీమకుర్తి: ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరే కంగా మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చీమ కుర్తి మండలం మువ్వారిపాలెం పంచాయతీ పరిధిలో మర్రిపాలెం గ్రామంలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమ పోస్టర్ను గ్రామ నాయకులు కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు కోటేశ్వరరావు,కేవీ పాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు ఎర్రగుంట్ల మోహన్ రావు, ఎంపీటీసీ తన్నీరు శ్రీనివాసరావు,మండల పార్టీ కార్యదర్శి పిన్ని రెడ్డి శ్రీనివాసరావు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు బక్క సుధాకర్, గ్రామ వైసీపీ కార్యదర్శులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత జిల్లాగా చేద్దాం

విశాలాంధ్ర - పొదిలి : బాల్యవివాహాల నిర్మూలన కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన విప్లవాత్మకమైన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికకు ప్రేరణగా, సోషియల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మంగళ వారం పొదిలి మండలంలో నిర్వహించారు. మండలంలోని మల్ల వరం, కుంచేపల్లి, అక్కచెరువు గ్రామాలలో అంగన్వాడీలో కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సోషియల్ యాక్టివిటీస్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంస్థ డైరెక్టర్ ఆర్. సునీల్ కుమార్ మాట్లాడుతూ సోషియల్ యాక్టి విటీస్ ద్వారా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనేది భారతదేశంలో అతి పెద్ద నెట్వర్క్ కు భాగస్వామి సంస్థని , దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో పనిచేస్తూ 250కి పైగా సంస్థల కలయికతో ఏర్పడిన ఈ నెట్వర్క్ గత ఏడాది లోనే ఒక లక్షకు పైగా బాల్యవివాహాలు అడ్డుకుందన్నారు. 318 చట్టపరంగా తల్లి దండ్రుల కౌన్సెలింగ్ ఇచ్చారని తెలిపారు. 100 రోజుల ఈ కార్యక్రమం మొత్తం మూడు దశలుగా అమలు చేయబడుతోంది. చివరి దశ 2026 మార్చి 8న, అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ముగుస్తుందని తెలిపారు. ప్రథమదశ డిసెంబర్ 31 వరకు, పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు, ద్వితీయ దశ 1 జనవరి నుండి 31 జనవరి 2026 వరకు ఆధ్యాత్మిక స్థలాలు , దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు క్యాటరర్లు, బ్యాండ్ పార్టీలు, వివాహ మందిరాలు వంటి వివాహ సేవా సంస్థలపై కేంద్రీకరణ, తృతీయ చివరి దశ 8 మార్చి 2026 వరకు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో సముదాయ యాజమాన్యాన్ని బలోపేతం చేయడం జరుగుతుందని తెలియజేశారు. అంగన్వాడీ, మహిళా పోలీసులు , టీచర్లు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ వీక్షించిన డీఎల్డీఓ శ్రీనివాసులు

విశాలాంధ్ర-సీఎస్పురం : మండల కేంద్రంలోని సీఎస్పురం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజాబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ను కనిగిరి డిఎల్డిఓ శ్రీనివాసులురెడ్డి, మండల శాఖ అధికారులు పాల్గొని వీక్షించారు వీడియో కాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణం, విద్యుత్ సమస్యలు, మహిళలపై జరుగుతున్న నేరాల నియంత్రణ, గంజాయి నిర్మూలన, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రూపొందించిన పీజీఆర్ఎస్ వ్యవస్థ, మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ అండ్ డి.ఎల్.డి.ఓ డి. శ్రీనివాసులు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గృహనిర్మాణశాఖ అధికారులు ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు గృహాలను మంజూరు కొరకు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని,మహిళలపై నేరాలు, గంజాయి రవాణా, విక్రయాలపై నిఘా ఉంచి నిర్మూలించాలని,పిజిఆర్ఎస్ ఫిర్యాదులను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్లో సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి, తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, మండల విద్యాశాఖ అధికారి జె ప్రసాదరావు, వ్యవసాయ శాఖ అధికారి పి మధుబాబు, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మరెడ్డి, ఈ ఓ ఆర్ డి రమణయ్య, వివిధ శాఖల అధికారులు వీక్షించారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-మద్దిపాడు : మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా 14 నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ సోమవారం సాయంత్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ బాబు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ రజిత కుమారి, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి , హెల్త్ సూపర్వైజర్ కే బాలకోటయ్య, ఏ నాగరాజు, కే సీతమ్మ, శ్రీనివాసరావు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూరబోయిన గంగరాజు యాదవ్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూరబోయిన గంగరాజు యాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రం దోర్నాల్లో టీడీపీ పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు సాహెబ్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గంగ రాజు యాదవ్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో పార్టీకి తక్కువ వచ్చిన బూత్లో రానున్న ఎన్నికల్లో మెజార్టీ వచ్చేలా కన్వీనర్లు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు షేక్ మాబు సాహెబ్ సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి, నాయకులు వల్లభనేని కాశయ్య,చంటి, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, దేసు నాగేంద్రబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పొలాలలో వ్యవసాయ అధికారుల పరిశీలన

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మెట్టవరి సాగుచేసిన రైతులతో మంగళవారం సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్,మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఇద్దరు మాట్లాడుతూ మెట్టవరి సాగులో దుబ్బుకు సరాసరి 22 నుండి 24 పిలకలు గుర్తించారని అన్నారు. ఒక్కొక్క కంకికి సుమారు 220 నుంచి 230 గింజలు ఉన్నట్లు రైతులకు లెక్కించి చూపించారన్నారు.తద్వారా ఎకరాకు 3 నుంచి 4 బస్తాలు అధికంగా పండుతాయని చెప్పారు.రైతుకు ఆదాయం లభిస్తుందని తెలిపారు. కావున మెట్టవరి సాగు వలన దమ్ము ఖర్చు,నాట్లు వేసే ఖర్చు,కూలీల కొరత తగ్గించుకోవటంతో పాటు,ఎక్కువ దిగుబడి వలన రైతులకు అదనపు ఆదాయం పొందాలంటే,రైతులు తప్పనిసరిగా సాధారణ వరి నాట్లు పద్ధతి మాని,మెట్టవరి సాగు చేపట్టవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు.అనంతరం మొక్కజొన్న పరిశీలించినట్లు తెలిపారు.వారి వెంట ఏఈఓ దేవేంద్ర గౌడ్,గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం ఆరబోతలో మెలకువలు పాటించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు: రైతులు ధాన్యం ఆరబోతలో మెళుకువలు పాటించాలని వ్యవసాయాధికారి ప్రసాద రావు కోరారు. మాధవరంలో మంగళవారం పర్యటించి రైతుల ధాన్యం ఆరబోతపై పలు సూచనలు చేసారు. 17శాతం తేమ శాతం ఉండేలా చూసుకుంటే మరింత కాలం ధాన్యం నిల్వ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వరి కోతలు జరుగుతున్నదున వాతావరణ పరిస్థితులను బట్టి తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

జీతాలు ఇప్పించండి

– బికేవీ పంచాయితీ గ్రీన్ అంబాసిడార్స్ వినతి

విశాలాంధ్ర -తాళ్లూరు: 26 నెలల నుండి జీతాలు రావాల్సి ఉంది. కుటుంబ జీవనం కష్టసాధ్యంగా మారిందని కనికరించి జీతాలు ఇప్పించాలని బెల్లంకొండవారి పాలెం గ్రీన్ అంబాసిడార్స్ తాళ్లూరు ఎంపీడీఓ అజితను వేడుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓను గ్రీన్ అంబాసిడార్స్ ఆంధ్ర లక్ష్మయ్య, కొనంకి శ్రీను,పంబా వెంకటేశ్వర్లు కలిసి డిప్యూటీ ఎంపీడీఓ, గ్రామకార్యదర్శి లను తక్షణమే ఆదేశించి తమ జీతాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.

జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - గిద్దలూరు : వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం జిల్లా అయిన తర్వాతనే అభివృద్ధి పదంలో పయనిస్తుందని బిజెపి నేతలు తెలిపారు. మార్కాపురం జిల్లాగా ప్రకటించిన తర్వాత మంగళవారం గిద్దలూరు పట్టణములో గాంధీ బొమ్మ సెంటర్ నుండి రాచర్ల గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో ఏంఎల్ఏ ముత్తుముల అశోకరెడ్డికి గజ మాలతో స్వాగతం పలికారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి షఫీ, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, బాదుల్ల, కొప్పుల నర్సింహులు, శివ పురం రవి కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైస్తవ మందిరంలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో సీయోను క్రైస్తవ ప్రార్ధన మందిరం 25వ వార్షికోత్సవ సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు మంగళవారం జరుపుకున్నారు. యేసు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ప్రేమ దయ కరుణ కలిగి జీవించాలని పాస్టర్ ఐజిక్ బాబు తెలియజేశారు. ఈ ప్రత్యేక కూటములకు చుట్టుపక్కల గ్రామాల నుండి పలు సంఘాల విశ్వాసులు పాల్గొని ఆత్మీయ ఆశీర్వాదాలు పొందారు. అనంతరం విశ్వాసులకు భోజనం ఏర్పాట్లు చేశారు.

లక్కవరం పాఠశాలకు చేయూత

విశాలాంధ్ర -తాళ్లూరు: లక్కవరం జిల్లా పరిషత్, మోడల్ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి మైక్ సెట్ , క్రీడా దుస్తులు అందించి విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు అందించారు. హైస్కూల్ హెచ్ఎం పద్మనాభ శర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బి జవహార్ , గెలాక్సీ అధినేత చలువాది బదరీనారాయణ ముఖ్య అతిథులు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థులుగా ఉండి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మరింత కృషి చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్ద సారథి , బాధ్యులు గౌతమ్ ప్రసాద్ , పీఈ టీ విజయ్ కుమార్లు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి మృతి

విశాలాంధ్ర-మార్కాపురం : వైసిపి నాయకులు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అంగం నాగిశెట్టి (76) మంగళవారం తన నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన డాక్టర్ సంగా రంగనాయకులు మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన కాలంలో 1987 – 92 లో నాటి కాంగ్రెస్ పార్టీ తరుపున మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేశారు. ఈయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే లు జంకె వెంకటరెడ్డి, కెపి కొండారెడ్డి, అన్నా రాంబాబు,ఏపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీబెగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైసిపి క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు మల్లపురం ఉత్తమ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్స్ బుస్సెట్టి నాగేశ్వరరావు తదితరులు విచారం వ్యక్తం చేశారు. అలాగే మృతిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.జూ

సమస్యలు పరిష్కరిస్తాం

– విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్

విశాలాంధ్ర – చీరాల : చీరాల నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని విద్యుత్ సరఫరా లోపాలు,వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ల మరమ్మతులు,కొత్త కనెక్షన్ల ఆలస్యం వంటి అనేక అంశాలను మంత్రికి వివరించారు.మాలకొండయ్య ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను సమగ్రంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో చీరాల పట్టణం,పరిసర గ్రామాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అత్యవసరతను వివరించారు.పెరుగుతున్న వినియోగం నేపథ్యంలో లైన్ల అప్‌గ్రేడేషన్,కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు,ప్రమాదాలు తగ్గించేందుకు సాంకేతిక సిబ్బంది పెంపు వంటి విషయాలపై ఆయన చర్చించారు. సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి రవికుమార్ సానుకూలంగా స్పందించి,చీరాల నియోజకవర్గ విద్యుత్ ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అవసరమైన చర్యలను వెంటనే ప్రారంభించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి తెలిపారు.ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,అందుకోసం చీరాల నియోజకవర్గానికి ప్రాధాన్యతనిస్తామని మంత్రి తెలిపారు.

ఘనంగా విజయబాబు పుట్టినరోజు

విశాలాంధ్ర – వేమూరు : సామాజిక చైతన్యం కలిగి ఉండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడు జొన్నలగడ్డ విజయబాబు అని వేమూరు శాసనసభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు,మాజీమంత్రి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదులు కొనియాడారు.టిడిపి సీనియర్ నాయకులు వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు,బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు 63వ పుట్టినరోజు వేడుకలను మంగళవారం వేమూరు ఎన్టీఆర్ పుర వేదిక వద్ద అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విజయబాబు సమాజ హితాన్ని కోరి ప్రతి ఒక్కరికి తన వంతు సేవలు అందిస్తారని,విద్యా రాజకీయ రంగాలతో పాటు పాత్రికేయ రంగంలో కూడా అనుభవం పొందిన తాను బహుముఖ ప్రజ్ఞతో అన్ని వర్గాల వారికి సేవలు అందిస్తారని పేర్కొన్నారు.నక్కా ఆనందబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉండి వాటి పరిష్కారం కోసం ఆలోచన చేయడంతో పాటు ఆ దిశగా మార్గాన్ని అన్వేషించే వ్యక్తిగా విజయ్ బాబు గుర్తింపు పొందారు అన్నారు.జటిలమైన అనేక సమస్యలను ఆయనతో చర్చించి పరిష్కరించిన సంఘటనలు అనేకం ఉన్నాయని గుర్తు చేశారు. మూడు దశాబ్దాలకు పైగా టిడిపిలో అంకిత భావంతో పనిచేస్తున్న ఆయన యువతకు ఆదర్శంగా నిలుస్తారన్నారు.కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి అనేకమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన ఘనత కూడా పొందారని అన్నారు. ముఖ్య అతిథులు ఆనందబాబు, రాజేంద్రప్రసాదులు బర్త్ డే కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం 500 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి,వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్ బాబు,మండల టిడిపి అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి సాయిబాబు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త ఊస రాజేష్,మైనేని మురళీ కృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, డి సి చైర్మన్ శివారెడ్డి,వాకా శేషబాబు, దొప్పలపూడి సుధాకర్,కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కె.శ్రీనివాస్, గంటా స్వాతి, టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

5న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

– కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర – బాపట్ల : ప్రభుత్వ పాఠశాలలపై విశ్వసనీయత,విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడానికి ఈనెల ఐదో తేదీన మెగా పీటీఎం నిర్వహిస్తున్నా మని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలి పారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ ఎస్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ బడులు బాగుంటేనే సమా జం బాగుంటుందని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల్లో ప్రతిభ పాటవాలను, సామర్థ్యాలను పెంపొందించ డానికి మెగా పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల్లో నూరు శాతం ఉత్తీర్ణత,నూరు శాతం మార్కులు సాధించడానికి ఉప యుక్తం అవుతుంద న్నారు. 1,405 పాఠశాలలు,19 జూనియర్ కళాశా లలో పీటీఎం నిర్వహిస్తున్నామ న్నారు. హెచ్ పి సి(హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్) ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి,లోపాలను పూడ్చడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించుకుం టా మన్నారు. ఈ సమావేశాలకు తల్లిదండ్రులు ఇరువురు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ఎఫ్.ఎల్.ఎన్.ఎం ద్వారా విద్యార్థుల్లో మ్యాథమెటిక్స్ సామర్థ్యం ఏ స్థాయిలో ఉందో గుర్తిస్తామన్నారు.ఈ ప్రక్రియ ఇప్పటికే 35 శాతం పూర్తయిందని,రానున్న రెండు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రతిభావంతులను మరింత మెరుగుపరచడానికి,కొద్దిగా వెనుకబడిన వారిని ఎలా ముందుకు తీసుకువెళ్లాలో ఈ ప్రక్రియ ద్వారా ప్రణాళిక రూపొందించుకుంటామ న్నారు.పదో తరగతి విద్యార్థుల కొరకు వందరోజుల వార్షిక ప్రణాళిక రూపొందించుకుని ఆ దిశగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి గజిటెడ్ ఆఫీసర్‌కు కొన్ని పాఠశాలలను కేటాయిస్తామ న్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులుగా ఎదగడానికి ఎలా చదవాలి అనే అంశాలపై ఆ విద్యార్థుల్లో సదరు గజిటెడ్ అధికారులు స్ఫూర్తి నింపే కార్యక్రమం చేపడతామన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు నిరోధకాలుగా మారిన గంజాయి, మాదకద్రవ్యాల నుంచి బయటపడడంపై చైతన్య పరుస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధపరిచేలా విద్యా వాలం టీర్లను నియామకం చేస్తామని కలెక్టర్ అన్నారు. నాణ్య మైన విద్యను విద్యార్థులకు అందిం చేలా ఐదు నెలల కొరకు మాత్రమే విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పాఠశాలలకు మంజూరైన పరికరాలు, వస్తువులు, లైబ్రరీ,క్రీడా సామగ్రిని పీటీఎంలో ఎగ్జిబిషన్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విశ్వసనీయత, ప్రాధాన్యతను ప్రజలకు తెలియపరు స్తామన్నారు. ధాన్యం సేకరణ బాపట్ల జిల్లాలో పారదర్శకతతో సాగుతోందని కలెక్టర్ చెప్పారు. 7600 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇప్పటికే కొనుగోలు చేశామన్నారు. డిసెంబర్ రెండో వారం నుంచి వరి పంట కోత మరింతగా పెరుగుతోందని,ఆ సమయంలో ధాన్యం సేకరణ సమర్థంగా చేపడతామన్నారు.ధాన్యం సేకరణ కొరకు 2,500 టార్పాలిన్ పట్టలు కొనుగోలు చేశామని,వాటిని రైతు సేవా కేంద్రాలకు ఇచ్చామన్నారు.ధాన్యం తడవకుండా వదలపరచడానికి గోదాములు సిద్ధం చేశామన్నారు.ధాన్య సేకరణ సజావుగా సాగడానికి సూక్ష్మ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు.ఏ ఒక్క రైతు ధైర్యం కోల్పోరాదని,అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్‌తో అధికారులు భేటి

విశాలాంధ్ర – సంతమాగులూరు : రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మంగళవారం సాయంత్రం సంతమాగులూరు వచ్చారు.జవహర్‌కు మండల అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అధికారులు ఇచ్చిన తేనేటి విందులో ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని, తిరుగు ప్రయాణంలో సంతమాగులూరు అధికారుల విజ్ఞప్తి మేరకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు.ఎస్సీల అభ్యున్నతే లక్ష్యంగా కమిషన్ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో ఎస్సీలపై అక్రమ కేసులు పెట్టి వారి సంక్షేమాన్ని విస్మరించారని మండిపడ్డారు.రాజకీయాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.అనంతరం జవహర్‌ను శాలువా,పుష్పగుచ్ఛంతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్,ఎంపీడీవో జ్యోతిర్మయి, ఎంఈవో కోటేశ్వరరావు, పాతమాగులూరు సర్పంచ్ జిర్రా విజయబాబు, టీడీపీ నేత దూపాటి ఏసోబు,ఏపీటీఎఫ్ నాయకులు శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

‘పొలం పిలుస్తుంది’

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని పెద్దగోగులపల్లి, ఆర్.కే.పల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి పి. మధుబాబు హాజరై రైతులతో మాట్లాడుతూ వరి నారు నాటేటప్పుడు నారు కొసలను త్రుంచి నాటాలని, వరిలో ఆకు చుట్టు పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు అలాగే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల లబ్ధి పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఆధార్ ను భూములతో అనుసంధానం చేసుకోవాలని, కంది పంట పూత దశలో అనుసరించాల్సిన జాగ్రత్తలపై కూడా రైతులకు పలు సూచనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు వి హరీష్, షేక్ హబీబ్ జిలాని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో జీవీ కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలం లోని గోపవరపు వారి పల్లి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థుల హాజరు నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టాయిలెట్స్ పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు తెలియజేశారు.